మానవతావాది మన ముఖ్యమంత్రి

- ప్రాణం విలువ తెలిసిన పార్టీ వైఎస్సార్ సీపీ
- నియోజకవర్గంలో 1050 నూతన పింఛన్లు అందజేత
- ఇప్పటి వరకు నియోజకవర్గంలో 17 వేలకు పైబడే పింఛన్ లబ్ధిదారులు
- ఎవరి పింఛన్ ఆగిపోదు.. ఆగిపోతే నన్ను సంప్రదించండి
- చంద్రబాబుకు మానవత్వం లేదు
- నూతన పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే వాసుపల్లి


నూతన పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తదితరులు

డాబాగార్డెన్స్ : మనిషి ప్రాణం విలువ తెలిసిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. మనసున్న మారాజు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ కొనియాడారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో నూతనంగా మంజూరైన 1050 పింఛన్ల పంపిణీ బుధవారం అంబికాబాగ్ రామాలయ కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడున్నరేళ్లలో నియోజకవర్గంలో 17 వేలకు పైగా పింఛన్లు మంజూరు చేశారంటే సీఎం జగన్‌ది ఎంత గొప్ప మనసో ఇట్టే తెలుస్తోందన్నారు. చంద్రబాబు పాలనకు.. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు నక్కకి..నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిది ఇచ్చే చెయ్యే కానీ.. తీసుకునే చెయ్యి కాదని ఎమ్మెల్యే తెలిపారు. ఎందుకంటే.. తాను గత ప్రభుత్వంలో పని చేశానని.. ఇప్పుడు ఈ ప్రభుత్వ పనితీరు చూశానని చెప్పుకొస్తూ చంద్రబాబుకి మానవత్వం లేదని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాలు.. వృద్ధులు.. వికలాంగులు.. వితంతువులు.. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందివ్వడమే జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. అందుకు ఉదాహరణగా.. నేడు పంపిణీ చేసిన 1050 పింఛన్లే అన్నారు. ప్రతినెలా ఒకటో తేదీ ఉదయం 6 గంటలకే వలంటీర్ల ద్వారా పింఛన్లు అందజేయడం.. మరీ ముఖ్యంగా పింఛను లబ్ధిదారులు అనారోగ్య కారణంగా ఆసుపత్రి పాలైనా.. అక్కడికి వెళ్లి పింఛన్ అందజేయడం దేశ చరిత్రలోనే ఎక్కడా లేదన్నారు. ఎవరికైనా పింఛన్ ఆగిపోతే తనను నేరుగా సంప్రదించాలని కోరారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజల కోసం వారంలో మూడు సార్లు ప్రజాదర్బార్‌లు నిర్వహిస్తున్నానని, ఎవరికైనా ఏ సమస్య వచ్చినా.. తనను గాని, లేదా సమీపంలోని పార్టీ నాయకులను సంప్రదిస్తే సరిపోతుందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యంగా విద్య, వైద్యం కోసం ఎనలేని సేవలందిస్తుందన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు రాష్ట్రంలో ఏం అభివృద్ధి జరిగిందని ప్రశ్నించడం సిగ్గు చేటన్నారు. బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగు జాడల్లో నడుస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన వారికి పింఛన్లు ఇవ్వడం అభివృద్ధి కాదా? విద్యార్థులకు అమ్మఒడి, విద్యా దీవెన వంటి పథకాల ద్వారా విద్యానందించడం అభివృద్ధి కాదా? మహిళల ఎదుగుదలకు సున్నావడ్డీ పేరిట రుణాలు అందజేయడం అభివృద్ధి కాదా? కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేయడం అభివృద్ధి కాదా? 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు అందజేయడం అభివృద్ధి కాదా? వైద్యం కోసం ప్రత్యేక దృష్టి పెట్టి పేదవాడికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స అందివ్వడం అభివృద్ధి కాదా? అంటూ ప్రశ్నించారు. ఇవేమీ తెలుగుదేశం, జనసేన పార్టీలకు కనిపించకపోవడం సిగ్గు చేటన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటు వేసే ముందు నైతికంగా ఆలోచించి ఓటు వేయాలని అభ్యర్థించారు. చంద్రబాబు తన ప్రచార సభలో 8 మంది మరణిస్తే..కనీసం వారి అంత్యక్రియలు కూడా జరగకముందే.. మరుసటి రోజే మరో సభ పెట్టడంలో మానవత్వం ఎక్కడ ఉందన్నారు. అంతేగాక ఇటీవల మరో ముగ్గుర్ని పొట్టన పెట్టుకున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ, కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, కార్పొరేటర్లు కోడూరు అప్పలరత్నం, బిపిన్‌కుమార్ జైన్, కందుల నాగరాజు, తోట పద్మావతి, విల్లూరి భాస్కరరావు, చెన్నా జానకీరామ్, గోడి విజయలక్ష్మి, జోనల్ కమిషనర్ చక్రవర్తి, పలు వార్డుల అధ్యక్షులు, స్టేట్ డైరెక్టర్లు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో పెన్షన్ల వివరాలు

వార్డు	మంజూరైన పెన్షన్లు	మొత్తం..
27	1079	రూ.30లక్షలు
29	1211	రూ.34లక్షలు
30	1369	రూ.38లక్షలు
31	1252	రూ.35లక్షలు
32	1419	రూ.39లక్షలు
33	1259	రూ.35లక్షలు
34	1550	రూ.43లక్షలు
35	1780	రూ.49లక్షలు
36	1200	రూ.33లక్షలు
37	1465	రూ.40లక్షలు
38	1679	రూ.47 లక్షలు
39	855	రూ.24లక్షలు
41	862	రూ.24లక్షలు
42	316	రూ.8.70లక్షలు


నూతన పింఛన్‌దారులు


హిజ్రాకు పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ పద్మావతి, పింఛన్‌దారులు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

అల్లిపురం: వైఎస్సార్ పెన్షన్ పెంపు వారోత్సవాల్లో భాగంగా బుధవారం 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పింఛన్ లబ్ధిదారులు క్షీరాభిషేకం చేశారు. వార్డులో అచ్చియ్యమ్మపేట జంక్షన్‌లో గల డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి తొలుత నివాళులు అర్పించిన వారు తరువాత ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తోట పద్మావతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు దఫదఫాలుగా వైఎస్సార్ పింఛన్ కానుకను పెంచారని తెలిపారు. జనవరి నుంచి రూ.2,750 పెంచిన పింఛన్ అందజేశారన్నారు. కొత్తగా 83 మందికి పింఛన్ మంజూరు చేసినట్లు తెలిపారు. వార్డులో పింఛన్లు తొలగించిందే లేదన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్, ప్రభుత్వ పథకాలు అందజేయనున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా నవరత్నాలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు లండా రమణ, లింగం శ్రీనివాసరావు, దూడ అప్పారావు, పిల్లి సత్తిబాబు, సీహెచ్ రాములమ్మ, తాతబ్బాయి, వై.రాజు, జి.వెంకటేష్, నాగమణి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు సహస్ర తులసీ దళార్చన

డాబాగార్డెన్స్: కనకమహాలక్ష్మి దేవాలయంలో ప్రతి గురువారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సహస్ర తులసిపూజ నిర్వహించనున్నారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,500 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చు. భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు శాఖ, అకౌంట్ నెంబరు 060810011006691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్0806091లో చెల్లించాలి. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసిన భక్తులు ఆ వివరాలు, పూజ జరిపించాల్సిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా, ఫోన్ నంబరును 8985515989 నంబరుకు వాట్సప్ చేయాలి.

సిటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నర్సింగరావు



డాబాగార్డెన్స్ : సిటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ నర్సింగరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భీమవరంలో నిర్వహించిన 16వ ఏపీ రాష్ట్ర సిటు మహాసభల్లో నర్సింగరావు ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏవీ నాగేశ్వరరావు, కోశాధికారిగా కేఆర్‌కే మూర్తి ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా ఎంఏ గఫూర్, ఉమామహేశ్వరరావు, కె. సుబ్బరావమ్మ, జి. బేబిరాణి, పి. అజయ్‌కుమార్, కె. మురళీ, నాగరాజు, జి. ఓబులు, సీహెచ్ శ్రీనివాసరావు, కె. అజయ్‌కుమార్, రాజా రామ్మోహన్‌రాయ్, కేఎం శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులుగా కె. ధనలక్ష్మి, కె. ఉమామహేశ్వరరావు, ఎం. బాలకాశీ, జి. కోటేశ్వరరావు, డీఎస్‌పీడీ ప్రసాద్, ముజఫర్ అహ్మద్, పి. తేజేశ్వరరావు, ఆర్‌కేఎస్‌వీ కుమార్, ఎ. నాగరాజు, ఆర్‌వీ నరసింహారావు, దయా రమాదేవి, ఎండీ అంజిబాబు, నూర్ మహ్మద్‌ను ఎన్నుకున్నారు.

నాయకులు సూచించిన వారికే..

డాబాగార్డెన్స్: విశాఖ నగర వీధి వ్యాపారుల సంఘం ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులు సూచించిన వారికే పదవులు దక్కాయంటూ బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అత్యంత కీలకమైన వెండింగ్ కమిటీలో అర్హులకు కాకుండా, నాయకులు సూచించిన వారికే బాధ్యతలు అప్పగించడంపై వారు మండిపడ్డారు. 50 మంది పోటీలో ఉండగా, ఎన్నిక నిర్వహించకుండా లాటరీ పద్ధతిలో నియమించడంపై పోటీలో ఉన్న అభ్యర్థులు నిరసన తెలిపారు. లాటరీ కూడా మోసపూరితమే అని వారు ఆరోపించారు.

క్లుప్తంగా

కేజీహెచ్ సూపరింటెండెంట్‌కు అభినందనలు


కేజీహెచ్ సూపరింటెండెంట్‌ను అభినందిస్తున్న ఏపీ ఉద్యోగ సంఘం నేతలు

మహారాణిపేట: కేజీహెచ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి.అశోక్‌కుమార్‌ను బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పీఎం జవహర్‌లాల్ నాయకత్వంలో ఉద్యోగులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి సన్మానం చేశారు. సూపరింటెండెంట్‌ను కలిసిన వారిలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సూరిశెట్టి వెంకటరమణ, సిటీ ప్రెసిడెంట్ కె.కృష్ణాజీ, ఆర్. మురళీకృష్ణ, పూర్ణచంద్రరెడ్డి, రాజశేఖరరెడ్డి తదితరులు ఉన్నారు.

విశేషంగా అప్పన్న నిత్య కల్యాణం


తలంబ్రాలు ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి బుధవారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలో స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ఘట్టాలతో కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు. ఆలయ ప్రధానార్చకుడు ఇరగవరపు రమణాచార్యులు, అర్చకులు కార్యక్రమం నిర్వహించారు.

'టిడ్కో' డీడీల అందజేత


డీడీలు అందిస్తున్న కార్పొరేటర్ బర్కత్ అలీ

మద్రిపాలెం: జీవీఎంసీ 53వ వార్డు మద్రిపాలెంలో గత ప్రభుత్వంలో డీడీలు కట్టి టిడ్కో ఇళ్లు మంజూరు కాని వారికి కార్పొరేటర్ బర్కత్ అలీ బుధవారం గ్రీన్‌గార్డెన్స్ 295 సచివాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018–2019లో టిడ్కో ఇళ్ల కోసం ఏవైతే డీడీలు కట్టించుకున్నారో, ఎవరికైతే లాటరీ ద్వారా ఇళ్లు మంజూరు చేయలేదో వారందరికీ చెక్కులు అందిస్తున్నామని తెలిపారు. వార్డు లో ఇంకా ఎవరెవరికి ఇళ్లు మంజూరు కాలేదో వారి వారి పరిధిలోని సచివాలయ సిబ్బందిని సంప్రదించి వివరాలు అందజేసి చెక్కులను పొందాలని కోరారు. కార్యక్రమంలో రామారావు, షేక్ వలీ, బూస రామలక్ష్మి, జయలక్ష్మి, షేక్ నబీ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మూల్యాంకన కేంద్రం పరిశీలన


మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలిస్తున్న వీసీ

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం పరీక్షల మూల్యాంకన కేంద్రాన్ని వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి బుధవారం ఉదయం పరిశీలించారు. మూల్యాంకన ప్రక్రియను వేగవంతం చేసేలా కొత్తగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ప్రత్యక్షంగా సందర్శించారు. మూల్యాంకనం జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం కేంద్రం పరిసరాలను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని యూనివర్సిటీ ఇంజినీర్‌కు సూచించారు. రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, డీన్‌లు ఆచార్య డి.వి.ఆర్.మూర్తి, వజీర్ మహ్మద్ పాల్గొన్నారు.

సాంకేతిక విద్యతోనే సమున్నత శిఖరాలకు


విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లు అందజేస్తున్న కందుల నాగరాజు

అల్లిపురం: పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందజేయాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తుందని 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు. రైల్వే హైస్కూల్లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన 81 మంది విద్యార్థులకు, 9 మంది ఉపాధ్యాయులకు బైజ్యూస్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ట్యాబ్‌ల ద్వారా పేద విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్య సులభతరం అవుతుందన్నారు. ట్యాబ్‌ల ద్వారా విద్యార్థులు తమ చదువుకు సాంకేతికతను జోడించి మరింత జ్ఞానాన్ని సముపార్జించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమ ంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.లక్ష్మణరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, కమిటీ చైర్మన్ ఎస్.సురేఖ, సభ్యులు అరుణ, నాగమణి, బనితా సాహు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలకు ఆహ్వానం

మురళీనగర్: సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఈ నెల 7న వైశాఖి స్పోర్ట్స్ పార్కులో మురళీనగర్ వనితా వాకర్స్ క్లబ్ నిర్వహించనున్న ముగ్గుల పోటీలకు మహిళలను ఆహ్వానిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వి.జయప్రభాశర్మ, ఎస్.రోజారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరిగే పోటీల్లో పాల్గొనాల్సిన వారు 99890 59084, 79891 22885, 94407 94626 నంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలని వారు చెప్పారు.

ఘనంగా క్రైస్ట్ చర్చి 75వ వార్షికోత్సవం


సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న జాన్‌వెస్లీ తదితరులు

అల్లిపురం: క్రైస్ట్ చర్చి 75 వసంతాల వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. చెంగల్రావుపేటలో గల చర్చిలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ, చెన్నై కల్వరి చవాంజెలికల్ ఫెలోషిప్ డాక్టర్ ఎస్.జైపాల్ పాల్గొన్నారు. చర్చి 75 సంవత్సరాల సావనీర్‌ను జాన్‌వెస్లీ విడుదల చేశారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా చర్చిలో సేవలందించిన పాస్టర్లు అందరినీ సత్కరించారు. మండపాక సునీల్ ఐజాక్ నేతృత్వంలో క్రైస్తవ గీతాలు ఆలపించారు. అనంతరం జాన్‌వెస్లీ మాట్లాడుతూ గొప్ప గొప్ప ఆరంభాలన్నీ మామూలుగానే జరుగుతాయన్నారు. 1948 జనవరి 4వ తేదీన 75 సంవత్సరాల క్రితం చర్చిని ప్రారంభించిన 12 మంది వ్యవస్థాపకుల కృషే దానికి ఉదాహరణ అన్నారు. రెవరెండ్ విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 36వ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్, కార్యదర్శి వెంకటేశ్వరరావు, రెవరెండ్ ప్రసాదరావు, ట్రెజరర్ జాకబ్ జార్జి, ఎం.విద్యాసాగర్, కేఎంబీ జైకుమార్, మండపాక ప్రసాదరావు, బాలకృష్ణమ్మ, లలిత జార్జి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితోనే హక్కుల పరిరక్షణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మానవ హక్కుల కౌన్సిల్ ప్రతినిధులు

డాబాగార్డెన్స్ : మానవ హక్కులపై ప్రజలకు అవగాహన ఉండాలని, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. నగరంలో మానవ హక్కుల కౌన్సిల్ కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహనరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ హక్కుల కమిషన్ సూచనలు, కేసుల విషయంలో ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం అమలు చేసినప్పుడే ప్రజల హక్కు ల పరిరక్షణ జరుగుతుందన్నారు. మానవ హక్కులు, మహిళల హక్కులు, బాలల హక్కులు, పర్యావరణ పరిరక్షణకు లాభాపేక్ష లేకుండా భవిష్యత్‌లో మరింత అంకితభావంతో శ్రమిస్తామన్నారు. శ్రీకాకుళం జిల్లాతో సహా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులను ప్రోత్సహిస్తామని చెప్పారు. 23 ఏళ్లుగా తమ సంస్థ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో గుండు అప్పలరాజు, కె. రవికుమార్, లాలం నారీమణి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమాజంపై అవగాహన కల్పించాలి


మాట్లాడుతున్న రిజిస్ట్రార్ కృష్ణమోహన్

ఏయూ క్యాంపస్: సమాజంపై ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. బుధవారం ఉదయం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ మెంటార్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువతను భాగం చేయాలని కోరారు. సామాజిక, ఆర్థిక అభివృద్ధి రెండూ సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల ఆలోచన సరళిలో మార్పు తీసుకురావడానికి కృషి జరగాలన్నారు. కార్యక్రమ సమన్వయకర్త ఆచార్య ఎస్.ఎ.డి.పాల్ మాట్లాడుతూ విద్యార్థులను కమ్యూనిటీ సర్వీస్ దిశగా నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. రిసోర్స్ పర్సన్ ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ దేశం కోసం పాటు పడేలా యువతను తీర్చిదిద్దడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని పలు డిగ్రీ కళాశాలలకు చెందిన 68 మందికి పైగా అధ్యాపకులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు ఏఎంసీ విద్యార్థుల ఎంపిక


వైద్య విద్యార్థి సాయిచరణ్‌తేజ్‌ను అభినందిస్తున్న ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు

మహారాణిపేట : ఆంధ్రా మెడికల్ కాలేజీ విద్యార్థులు డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ అథ్లెటిక్స్‌కు ఎంపికయ్యారు. తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (చెన్నై) ఆధ్వర్యంలో ఈనెల 9 నుంచి 12 వరకు చెన్నైలో మెన్, అండ్ ఉమెన్ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నారు. పైన పేర్కొన్న ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు రెండో సంవత్సరం ఎంబీబీఎస్ చదువుతున్న పి.సాయిచరణ్‌తేజ, మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థి ఎం.ఎస్.కాజల్ సింగ్ ఎంపికయ్యారు. వీరిని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, వైస్ ప్రెసిడెంట్ (క్రీడలు) డాక్టర్ ఆర్.సునీల్ కుమార్, అనాటమీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ హేమరాధిక, ఆంధ్రా మెడికల్ కాలేజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎంఎస్ఎన్ పాత్రుడు అభినందించారు.

భవిత సెంటర్‌లో బ్రెయిలీ జయంతి


కేక్ కట్‌చేస్తున్న డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ సువర్ణ

సీతంపేట: అక్కయ్యపాలెం భవిత సెంటర్‌లో బుధవారం విద్యావేత్త లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ కె.సువర్ణ కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని అన్నారు. దృష్టి లోపం ఉన్న వారి కోసం చదవడానికి, రాయడానికి వీలుగా ప్రత్యేక లిపిని ఆవిష్కరించారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా బ్రెయిలీ లిపి గుర్తింపు పొంది, నేటికీ ఉపయోగకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ హైస్కూల్ హెచ్.ఎం లక్ష్మీనరస, భవిత టీచర్ జగదాంబ, దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గృహిణులకు వ్యాపారాభివృద్ధిపై అవగాహన


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కొల్లి సింహాచలం తదితరులు

అల్లిపురం: ఎఫ్ఎక్స్‌బీ ఇండియా సురక్షా అండ్ వేదాంత కార్గో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ఆధ్వర్యంలో వన్‌టౌన్ ప్రాంతంలో గల గృహిణులు, చిరు వ్యాపారులకు వ్యాపార విధానాలు, వ్యాపారాభివృద్ధి తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం ముఖ్య అతిథిగా పాల్గొని సంస్థలు అందించే అవకాశాన్ని గృహిణులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వేదాంత కార్గో లిమిటెడ్ సీఎస్ఆర్ మేనేజర్ జేఎస్ శ్రీలక్ష్మి, సంస్థ ప్రతినిధులు వై.అశోక్‌కుమార్, ఎం.పోలినాయుడు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు


చింతల అగ్రహారం శ్రీకృష్ణాలయంలో దీపాలంకరణ సేవ

సింహాచలం: ధనుర్మాస పూజలు బుధవారం పలు ఆలయాల్లో విశేషంగా నిర్వహించారు. సింహగిరిపై తెల్లవారుజామున 3గంటలకు స్వామికి సుప్రభాత సేవ చేశారు. విశేష ఆరాధన, చతుర్వేద పారాయణం, ఉపనిషత్తు పారాయణం, తిరుప్పావై సేవాకా లం అనంతరం గోదాదేవికి బేడా మండపంలో తిరువీధిని వైభవంగా నిర్వహించారు. ఆలయ స్థానా చార్యులు టి.పి.రాజగోపాల్ తదితరులు పూజలు చేశారు.

- పెందుర్తి వెంకటాద్రిపై ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహించారు. తిరుప్పావై సేవాకాలం అనంతరం గోదాదేవి చెంతన ప్రత్యేక పూజలు చేసి హారతులు అందజేశారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ పూజల్లో పాల్గొన్నారు. భక్తుకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ అర్చకులు రామానుజమ్ పూజల ను నిర్వహించారు.
- శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారిని విశేష అలంకరించారు. పాశుర విన్నప పారాయణ ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు భార్గవ్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.
- పెందుర్తి మండలం చింతలగ్రహారం శ్రీకృష్ణాలయంలో శంఖుచక్రనామాలకు విశేషంగా దీపాలంకరణ చేశారు. పాశురవిన్నప పారాయణ ఘనంగా నిర్వహించారు.


వెంకటాద్రిపై గోదాదేవికి హారతి ఇస్తున్న అర్చకుడు రామానుజమ్

లెర్నర్ పోర్టల్‌లో కోర్సు మెటీరియల్

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రంలో 2022–23 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు కోర్సు మెటీరియల్‌ను లెర్నర్ పోర్టల్‌లో అధికారులు పొందుపరిచారు. బుధవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో ఈ సదుపాయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు తమ గుర్తింపు నంబరును నమోదు చేసి కోర్సు మెటీరియల్‌ను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, దూరవిద్య సంచాలకుడు ఆచార్య కె.విశ్వేశ్వరరావు, ఆచార్య చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.